బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 14: బాధితుల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఇటీవల మండలంలోని శివరామపురం(ఆర్‌అండ్‌ఆర్ కాలనీ) గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు, సుభాష్‌తండాకు చెందిన భూక్యా జగన్‌నాయక్ తండ్రి ఛత్రూనాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి శనివారం జగన్‌నాయక్ నివాసానికి చేరుకుని ఛత్రూనాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తండాలో పెద్ద మనిషిగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించే ఛత్రూనాయక్ మరణం తండాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ రంగు కుమార్, గ్రామ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, అంజిరెడ్డి యాకూబ్‌రెడ్డి, ఉప సర్పంచ్ కన్నెకంటి శ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి మల్లేశ్, సంతోష్‌గౌడ్, సతీశ్‌కుమార్ ఉన్నారు.

ఛత్రూనాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

నేడు చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

హసన్‌పర్తి, అక్టోబర్14: చింతగట్టు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున ఆది వారం ఉదయం 8.30 నుంచి 12.00 గంటల వరకు కేసీ క్యాంప్, నారాయణగర్, రామారం, భీమారం, ఎర్రగట్టుగుట్ట, కిట్స్, హసన్‌పర్తి, చింతగట్టు, కోమటిపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నగ్తు ఏఈ ప్రదీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, అక్టోబర్ 14: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన రాజ్‌మహ్మద్ కుమారుడు దివ్యాంగుడైన రఫీ(14) అనారోగ్యంతో మృతి చెందగా, సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సాయంగా 75 కేజీల బియ్యాన్ని అందజేసి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ నాయకులు గుంషావలీ, మొర్రి రాజేందర్, పిండిపోలు భిక్షపతి, ముప్పిడి సంపత్, పెద్ద సంజీవ, సలీం ఉన్నారు.

నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు

ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు

వర్ధన్నపేట, అక్టోబర్ 14: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానుండ డంతో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. వర్ధన్నపేట పట్టణంతో పాటు మండలంలోని ఇల్లంద గ్రామంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. 24 ఏళ్లుగా ఇల్లందలో గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుతున్నారు. ఈ సంవత్సరం కూడా చారిత్రక రామలింగేశ్వర, లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాల ప్రాంగణంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తొమ్మిదిరోజుల పాటు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. నవరాత్రులు పూర్త యిన తర్వాత అమ్మవారి విగ్రహంతో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేస్తారు.

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

కాశీబుగ్గ, అక్టోబర్14: 14వ డివిజన్ ఇందిరమ్మకాలనీలో శనివారం బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ఫేస్-1 అధ్యక్షుడు పేకటనోజు వీరాచారి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. విలీన గ్రామాలను ఆయన అభివృద్ధి చేశారని, ఆయనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి కృష్ణమూర్తి, మాటూరు రాజు, వేమునూరి సోమేశ్వర్, బండ్ల సురేందర్, రేన సారంగపాణి, గండ్రకోటి, లక్ష్మి, కిరణ్, రామగిరి మహేశ్, ఎస్‌కే పాషా, దొంతోజు శ్రీను, వెంకన్న, ఉపేందర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఇందిరమ్మకాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్ధన్నపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పర్వతగిరి: ఏనుగల్లులో బతుకమ్మలతో వస్తున్న మహిళలు

అంబరాన్నంటిన బతుకమ్మ వేడుకలు

- **తొలి రోజు ఎంగిల పూల బతుకమ్మ సంబురాలు**
- **ఆడిపాడిన మహిళలు**

నియోజకవర్గవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. తొలి రోజు ఎంగిల పూల బతుకమ్మ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు.

వర్ధన్నపేట, అక్టోబర్ 14: మండలంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. తంగేడు, గునుగు, బంతి, చామంతి పూలతో మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి తమ పసుపు కుంకుమలు, కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. సాయంత్రం ఆలయాలకు చేరుకుని బతుకమ్మ ఆడారు. వర్ధన్నపేటలోని రామాలయం, ఇల్లందలో రామలింగేశ్వరాలయం, ఆయా గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు మ ధ్యలో పెట్టి పాటలు పాడుతూ కోలాటం ఆడారు. అనంతరం బతుకమ్మలను అమ్మవారికి సమర్పించారు. కాగా, మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో..

హసన్‌పర్తి: హసన్‌పర్తిలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాల డైరెక్టర్లు చల్లా ధర్మారెడ్డి, గిర్రం భరద్వాజనాయుడు హాజరయ్యారు. అనంతరం టీచర్లు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఒక చోట పెట్టి ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ మన రాష్ట్ర పండుగని, దీన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొంటారన్నారు. అనంతరం బతుక మ్మను పేర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీవీవీ నవీన్‌కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ప్రిన్సిపాల్ టీ పవన్‌కుమార్, జనరల్ మేనేజర్ ప్రభుకుమార్, షేక్‌రబ్బాని, వైస్ ప్రిన్సిపాల్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీఎస్ కళాశాలలో..

భీమారంలోని ఎస్వీఎస్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేడుకలకు కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ, డాక్టర్ ఎర్రబెల్లి హర్షిణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం టీచర్లు, విద్యార్థినులు కలిసి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పాటలు పాడుతూ, దాండియా ఆటలు ఆడారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సువర్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పండుగ బతుకమ్మ అని అన్నారు. ఈ పండుగకు ప్రపంచ ఖ్యాతి దక్కిందని పేర్కొన్నారు.

పూల సింగిడిలైన ఆలయాలు, గ్రామాలు

రాయపర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం మహిళలు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని వర్గాల ప్రజలు తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి సామూహికంగా ఆడిపాడారు. ఆలయాలు, చెరువులు, ప్రధాన కూడళ్లన్నీ పూల సింగిడులయ్యాయి. పెత్రమాస సందర్భంగా తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ తమ పితృ దేవతలకు పూజలు చేశారు.

సంప్రదాయబద్ధంగా వేడుకలు

పర్వతగిరి/ఐనవోలు: మండలాల్లోని అన్ని గ్రామాల్లో మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు. భక్తి శ్రద్ధలతో బతుకమ్మను పేర్చి, ఆలయాలు, కూడళ్లలో పెట్టి పాటలు పాడారు.

గ్రీన్‌వుడ్ పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

ఎస్వీఎస్ కళాశాలలో బతుకమ్మలతో వస్తున్న వైస్ చైర్మన్ ఎర్రబెల్లి సువర్ణ, విద్యార్థినులు

రాయపర్తిలో..

కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారిణులు

జోరుగా జోనల్ క్రీడా పోటీలు

రాయపర్తి, అక్టోబర్ 14: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ ఇనిస్టిట్యూషన్స్ 9వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ 2023-2024 క్రీడా పోటీలు జోరుగా సాగుతున్నాయి. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాలోని 14 గురుకులాలకు చెందిన 1190 మంది క్రీడాకారిణులు 19 రకాల ఆటల పోటీలలో భాగస్వాములవుతున్నారు. కాగా శనివారం గురుకులంలోని క్రీడా మైదానంలో బాలికలకు షాట్‌పుట్, డిస్కస్‌త్రో, కబడ్డీ, ఖో-ఖో, రన్నింగ్‌లలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గురుకుల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, దేవీ సునీలా ప్రభ, డా వెంకటేశ్వర్లు, దేవి ప్రసాద్, నజియాబేగం, ప్రభావతి, కలమ్మ, హేమ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

అరూరికి పాస్టర్ల మద్దతు

కరీమాబాద్, అక్టోబర్ 14: బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్‌కు నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు మద్దతు ప్రకటించారు. శనివారం మామునూరులోని వినయ్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. మరోసారి సేవ చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అవకాశం కల్పించారని, మీరంతా నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

హసన్‌పర్తి: మండలంలోని నాగారానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాంబయ్య తల్లి ఎల్లమ్మ, భూర్జ సంపత్‌గౌడ్, పెగడపెల్లికి చెందిన చిన్న దామెర లచ్చమ్మ మృతి చెందగా, ఎమ్మెల్యే అరూరి రమేశ్ శనివారం వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ 1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అరూరి రమేశ్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు